## గ్రేటర్ @ 27.1డిగ్రీలు

సిటీబ్యూరో, జనవరి 15 (నమస్తే తెలంగాణ): ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో గ్రేటర్‌లో రాత్రి ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. అదే సమయంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువకు పడిపోవడంతో పగలు సమయంలో చలిగాలులు వీస్తున్నాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 3.9డిగ్రీలు తగ్గి 27.1డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 19.0డిగ్రీలు, గాలిలో తేమ 60శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

## రోడ్డు భద్రత, చట్టాలపై అవగాహన

ఉప్పల్, జనవరి 15 : రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప్పల్ ఆర్టీఏ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు, వాహనదారులతో కలిసి ర్యాలీ చేపట్టారు. అనంతరం రోడ్డు భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. ట్రాఫిక్స్ రూల్స్ పాటిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎంవీఐ రవీందర్‌రెడ్డి, ఉమ, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో బీఆర్‌ఎస్ నేతల హౌస్ అరెస్ట్

బాలానగర్, జనవరి 15 : కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టులు చేస్తూ శాడిస్ట్ పరిపాలన సాగిస్తుందని కేపీహెచ్‌బీకాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, నియోజకవర్గం బీఆర్‌ఎస్ కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, మరో నేత ప్రభాకర్ గౌడ్‌లు అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కడ నిరసన కార్యక్రమాలు చేపడుతారేమోనని భయంతో పోలీసులు.. కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, సతీశ్ అరోరా, బాలాజీనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్‌లను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపట్ల రాష్ట్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. పాలనను పక్కన పెట్టి.. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులను అరెస్ట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలపై దృష్టి సా రించి.. అందించాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.





పోలీసులు హౌస్ అరెస్ట్‌చేసిన కేపీహెచ్‌బీకాలనీ కార్పొరేటర్ శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ నాయకులు సతీశ్‌అరోరా, ప్రభాకర్‌గౌడ్

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

## మద్యం మత్తులో స్తంభాన్ని ఢీకొని వ్యక్తి..

కొండాపూర్, జనవరి 15 : మద్యం మత్తులో బైక్‌పై అతివేగంగా వెళ్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదిలాబాద్‌లో నివాసం ఉండే ప్రాంక్లిన్ ఫిలిప్స్ (27) జిమ్ ట్రైనర్. సంక్రాంతి పండుగలో భాగంగా ప్రాంక్లిన్ కోకాపేట్‌లో స్నేహితులతో కలిసి మద్యం సేవించి..ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. నల్లగండ్ల సమీపంలోకి రాగా మద్యం మత్తు లో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానిక దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. అతని భార్య స్వర్గలత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రాంక్లిన్ (ఫైల్)

## బైక్ ఢీకొని యువకుడు..

జీడిమెట్ల, జనవరి 15 : రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో యువకుడు మృతిచెందాడు మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. జీడిమెట్ల పోలీసుల వివరాల ప్రకారం... చింతల్ గణేశ్‌నగర్‌కు చెందిన లక్ష్మీవరమోహన్ కుమారుడు దేవహర్ష(26) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈనెల 14 రాత్రి 10గంటలకు ఐడీపీఎల్ నుంచి కుత్బుల్లాపూర్‌వైపు బైక్‌పై వస్తున్నాడు. చింతల్ కేఎఫ్‌సీ వద్ద యూటర్న్ తీసుకుంటున్న పవన్‌రెడ్డి బైక్, దేవహర్ష బైకులు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో దేవహర్ష మృతిచెందగా పవన్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఇతడిని సూరారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వాహనం ఢీకొని సెక్యూరిటీ గార్డు ..

శేరిలింగంపల్లి, జనవరి 15 : గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ సెక్యూరిటీ గార్డు మృతిచెందాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం ...అస్సాం రాష్ట్రానికి చెందిన నారాయణ్ హజారిక(55) నగరానికి వచ్చి కొండాపూర్ శ్రీరామ్‌నగర్ కాలనీలో ఉంటూ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. కాగా.. మంగళవారం రాత్రి కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వద్ద ఎదురుగా నడుచుకుంటూ వెళ్తున్న నారాయణ్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలకు గురైన అతడిని కొండాపూర్ రాఘవేంద్రకాలనీలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం అతను మృతిచెందాడు. భార్య రంజిత్ హజారిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి..

జగద్గిరిగుట్ట, జనవరి 15 : రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల ప్రకారం... ఆస్‌బెస్టాస్ కాలనీకి చెందిన నారాయణస్వామి (59) ఈ నెల 11న బైక్‌పై మనుమరాలిని తీసుకుని వెళ్తుండగా దీనబంధు కాలనీవద్ద అదుపుతప్పి పడిపోగా నారాయణస్వామి తలకు తీవ్ర గాయమైంది. అతన్ని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారంమృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి అదృశ్యం

జవహర్‌నగర్, జనవరి 15 : సికింద్రాబాద్ వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌ఓ సైదయ్య వివరాల ప్రకారం.. జమ్మిగడ్డ ప్రాంతంలోని కొత్త శ్రీనివాస్ నగర్‌లో వన్నా ల శివశంకర్, భార్య, పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. అక్టోబర్, 2024 లో తన స్వగ్రామమైన నవగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కుటుంబంతో సహా వెళ్లాడు. తిరిగి ఈ నెల 10న ఒంటరిగా తిరిగి జమ్మిగడ్డకు వచ్చా డు. ఈ క్రమంలో ఈ నెల 13న సికింద్రాబాద్‌కు వెళ్తున్నానని సమీప బంధువు రామకృష్ణకు చెప్పి బయటకు వెళ్లిన శివ శంకర్ ఇంత వరకు తిరిగి రాలేదు. అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద ఆరా తీసినా సమాచారం లభించలేదు. రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



శివశంకర్(ఫైల్)

# తుపాకుల అమ్మకానికి యత్నం

## యూపీవాసి అరెస్ట్.. రెండు పిస్టోల్స్, తపంచా స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జనవరి 15 (నమస్తే తెలంగాణ): బిహార్ నుంచి తుపాకులు తెచ్చి నగర శివారులో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌వాసిని భువనగిరి ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి .32 ఎంఎం రెండు పిస్టోల్స్, ఒక తపంచా, 10 లైవ్ రౌండ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్, బల్లియ జిల్లాకు చెందిన హరేకృష్ణ యాదవ్ ఇంటర్ వరకు చదివి, 2019లో తన సోదరుడు మురళితో కలిసి హైదరాబాద్‌కు వచ్చాడు. బీబీనగర్‌లో ఒక కంపెనీలో 2022 వరకు పనిచేసి.. తిరిగి తన స్వస్థలం వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నాడు. అయితే.. వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో తన గ్రామ పరిధికి పక్కనే ఉన్న బిహార్ రాష్ట్రంలో అక్రమంగా తుపాకులు తయారు చేసే వారి వద్ద తక్కువ ధరకు కొని హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్మాలని ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా హరేకృష్ణ వివిధ రకాలైన మూడు ఆయుధాలు బిహార్, భోజపూర్ జిల్లా, బిహియ మండలానికి చెందిన సంపత్ యాదవ్ వద్ద కొనుగోలు చేశాడు. వాటిని హైదరాబాద్ తెచ్చి విక్రయించేందుకు యత్నిస్తుండగా అంబేద్కర్‌నగర్ బస్‌స్టాప్ వద్ద భువనగిరి ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తుపాకులు అమ్మిన వ్యక్తితో పాటు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఎస్‌ఓటీ డీసీపీ రమణారెడ్డి, అదనపు డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ నాయకుడు మృతి



సత్యనారాయణ రాజు(ఫైల్

మెహిదీపట్నం, జనవరి 15: లంగర్‌హౌస్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కె.సత్యనారాయణ రాజు(42) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య ,ఇద్దరు సంతానం. గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులుగా రాజు పనిచేశారు. ఆయన మృతితో లంగర్‌హౌస్ కిషన్ గూడలో విషాదఛాయలు అలుముకున్నాయి. బుధవారం రాజు అంత్యక్రియలు లంగర్‌హౌస్ సంగం శ్మశాన వాటికలో జరిగాయి. అంత్యక్రియలో కార్వాన్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, సీనియర్ నాయకులు ఆరెల్ల కృష్ణయాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆరెల్ల జగదీశ్ యాదవ్, నాయకులు చంద్రకాంత్, కోయల్‌కార్ శ్రీనివాస్ , వసంత్‌రెడ్డి తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజు మృతి పార్టీకి తీరని లోటని జీవన్‌సింగ్ అన్నారు.

## పతంగులు ఎగరవేస్తూ వ్యక్తి ..

బడంగ్‌పేట, జనవరి 15 : పతంగులు ఎగరవేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి చెందాడు. మీర్‌పేట సీఐ నాగరాజు కథనం ప్రకారం.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ శ్రీసాయినగర్‌కు చెందిన మహేశ్ (39) ప్రైవేట్ ఉద్యోగి. సంక్రాంతి పండుగకు తన స్నేహితులు, అన్నదమ్ములతో కలిసి ఎదురుగా ఉన్న బిల్డింగ్‌పై పతంగులు ఎగరవేస్తున్నారు. అయితే.. ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి జారిపడి మహేశ్‌కు తీవ్ర గాయాలు కాగా దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బిల్డింగ్‌పై నుంచి పడి ..



మాధవ రావు9ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 15: ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి కిందపడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్ర కారం.. మార్కండేయనగర్ ప్రాంతానికి చెందిన మాధవరావు(55) తాపీ మేస్త్రీ. ఈ నెల 14న సంక్రాంతి పండుగ సందర్భంగా బిల్డింగ్‌పై కుటుంబ సభ్యులు పతంగులు ఎగరవేస్తున్నారు. దీనికి చూడడానికి మాధవరావు బిల్డింగ్‌పైకి ఎక్కాడు. ప్రమాదవశాత్తు 4వ అంతస్తు నుంచి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలైన అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి ..

జగద్గిరిగుట్ట, జనవరి 15: అనారోగ్యంతో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల మేరకు.. ఆల్విన్‌కాలనీ జలకన్య బస్టాపు వద్ద ఈ నెల 9న గుర్తుతెలియని వ్యక్తి (50) కిందపడిపోగా స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. వారు అతడిని గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతున్న అతను ఈనెల13న చనిపోయాడు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ప్రేమ వ్యవహారం.. ఇంటిపై పెట్రోల్‌తో దాడి

## యువకుడి తండ్రికి తీవ్ర గాయలు.. మరో ఇద్దరు కూడా..

మల్కాజిగిరి, జనవరి 15: ప్రేమ వ్యవహారంలో యువకుడి ఇంటిపై యువతి బంధువులు పెట్రోల్‌తో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో యువకుడి తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం... అల్వాల్‌కు చెందిన ప్రకాశ్ జీహెచ్‌ఎంసీ ఎంట మాలజీ విభాగంలో పనిచేస్తున్నాడు. ఇతని కుమారుడు ప్రదీప్ స్థానికంగా ఉంటున్న యువతిని ప్రేమిస్తుండగా.. గుర్తించిన యువతి కుటుంబ సభ్యులు అతడిని హెచ్చరించారు. ఇదే వ్యవహారంలో యువతి కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి పెట్రోల్ తీసుకు వచ్చి ప్రదీప్ ఇంటిపై పోసి నిప్పంటించారు. ఇంట్లో ఉన్న ప్రదీప్ తండ్రి ప్రకాశ్, తల్లి హేమలతలు మంటల్లో చిక్కుకున్నారు. తీవ్రగాయాలైన ప్రకాశ్‌ను చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించారు. తల్లి హేమలత స్వల్పగాయాలతో బయటపడింది. ఇంటి పక్కలో ఉండే పాపపై పెట్రోల్ పడడంతో ఆమెకు గాయాలయ్యాయి. పాపను చికిత్స కోసం ప్రైవేటు దవాఖానకు తరలించారు. ప్రదీప్ ఇంట్లో లేక పోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 6.5కిలోల గంజాయి స్వాధీనం

మియాపూర్ , జనవరి 15 : గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మియాపూర్ పోలీసులు అరెస్ట్‌చేసి.. అతని నుంచి 6.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీఐ క్రాంతి కుమార్ వివరాల ప్రకారం.....నాగర్‌కర్నూల్ జిల్లా ఇంద్రకల్ గ్రామానికి చెందిన ఇంద్రకుమార్ విశాఖపట్టణం అరకులో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. సంక్రాంతికి స్వంత గ్రామానికి వస్తూ అరకు నుంచి గంజాయి తీ సుకువచ్చి స్థానికంగా విక్రయించేందుకు పథకం పన్నాడు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి మియాపూర్ మెట్రో సమీపంలో పిల్లర్ నంబర్ 603 వద్ద ఎస్‌వోటీ మాదాపూర్ పోలీసులతో కలిసి మియాపూర్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా...ఇంద్ర కుమార్ గంజాయితో పట్టుబడ్డాడు. అతడి నుంచి 6.5 కిలోల గంజాయితో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

# కుటుంబ కలహాలు.. తల్లిదండ్రులపై దాడి

## తండ్రి మృతి, తల్లికి తీవ్ర గాయాలు..నిందితుడు అరెస్ట్

శామీర్‌పేట, జనవరి 15 : కుటుంబ కలహాలు తల్లిదండ్రులపై దాడికి కారణం అయ్యాయి. ఈ దాడిలో తండ్రి మృతి చెందగా, తల్లికి తీవ్ర గాయా లు కాగా.. దాడికి పాల్పడిన కొడుకు కటకటాల పాలయ్యాడు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం... శామీర్‌పేట , పెద్దమ్మకాలనీలో నివాసం ఉండే ఆలకుంట నర్సింహా ట్రాక్టర్ డ్రైవర్. కుటుంబ కలహాల కారణంగా భార్యతో గొడవపడి తండ్రి హనుమంతు(50), తల్లితో కలిసి ఉంటున్నాడు. నర్సింహా మద్యానికి అలవాటు పడ్డాడు. మత్తులో తరచుగా తల్లిదండ్రులపై దాడికి ప్రయత్నించేవాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో తల్లి, చెల్లెల మధ్య చీరపై వివాదం జరిగింది. ఈ క్రమంలో తల్లి అనుకోకుం డా చేపల అక్వేరియంను తాకడంతో అది కిందపడి పగిలిపోయింది. అక్కడే ఉన్న నర్సింహా కోపంతో తల్లిపై దాడి చేయగా కింద పడిపోయింది. అడ్డుకోబోయిన తండ్రి హనుమంతుపై దాడికి పాల్పడగా తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడు నర్సింహాను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఇందిరానగర్‌లో భారీ చోరీ

బంజారాహిల్స్, జనవరి 15: సంక్రాతి పండుగ వేళ బంజారాహిల్స్‌లో భారీచోరీ జరిగింది. ఇంటి తాళాలు పగలగొట్టిన దొంగలు 20తులాల బంగారంతో పాటు రూ.25లక్షల నగదును దోచుకువెళ్లారు. బంజారాహిల్స్ పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.2లోని ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్న ఎన్.లోవాలక్ష్మి టీచర్. సంక్రాంతి పండుగ కోసం ఈనెల 12న భర్త వెంకటరమణ, కుటుంబసభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి రాజమండ్రిలోని సొంతూరికి వెళ్లారు. మంగళవారం ఉదయం పైపోర్షన్‌లో అద్దెకు ఉంటే కరుణాకర్ కిందికి దిగగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా వస్తువులు చిందరవందరగా పడి కనిపించాయి. వెంటనే లోవాలక్ష్మికి సమాచారం అందించారు. మంగళవారం రాత్రి వచ్చి చూడగా అల్మారలో ఉండాల్సిన 20తులాల బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ.25లక్షల నగదు కనిపించలేదు. లోవాలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మహత్యలు..

## తల్లి మృతితో తనయుడు..

కుత్బుల్లాపూర్, జనవరి 15 : తల్లి మృతి, అనారోగ్యం తో విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్‌కు చెందిన రాజేందర్‌రెడ్డి(37) సుభాష్‌నగర్‌లో నివాసముంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకునేవాడు. పండుగ కావడంతో భార్య, పిల్లలు పుట్టింటికి వెళ్లారు. ఇటీవలే అతని తల్లి చనిపోవడంతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతను ఈనెల 14న విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

## మరో ఘటనలో యువకుడు..



నవీన్(ఫైల్ )

చింతల్ దత్తాత్రేయకాలనీలో నివాసముండే మల్లేశ్ కుమారుడు బండ నవీన్ ప్రైవేటు ఉద్యోగి. కుటుంబ గొడవల కారణంగా ఈనెల 14న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యా దు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లిదండ్రులు మందలించారని..

మారేడ్‌పల్లి, జనవరి 15: తల్లిదండ్రులు మందలించారని మనస్తాపం చెందిన ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం..కామారెడ్డి జిల్లాకు చెందిన ఓ కుటుంబం మేడ్చల్ ప్రాంతానికి వచ్చి కూలీ పని చేసుకుంటూ గడుపుతున్నారు. వీరికి ముగ్గురు కుమారులు. రెండవ కుమారుడు హనుమంతు(22)ను తల్లిదండ్రులు మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 14న మేడ్చల్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి దొరకక వ్యక్తి..

మలక్‌పేట, జనవరి 15: పనులు దొరకక ఇంటివద్దే ఉంటూ మానసిక ఒత్తిడికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చాదర్‌ఘాట్ పోలీసుల కథనం ప్రకారం .. కర్ణాటక రాష్ట్రానికి చెందిన సంజయ్(45), నాగమ్మ దంపతులు నగరానికి వచ్చి మలక్‌పేట ఆనంద్‌నగర్‌లో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు. నాగమ్మ ఇండ్లలో పాచి పనులు చేస్తుండగా, సంజయ్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. కొన్నాళ్లుగా పనులు దొరకకపోవడంతో ఇంటివద్దే ఉంటున్న సంజయ్ మానసిక ఒత్తిడికి గురవుతున్నాడు. ఈ నెల 13న రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులంతా నిద్రకు ఉపక్రమించారు. 14న సంక్రాంతి పండుగ రోజున తెల్లవారు జామున లేచిన నాగమ్మకు గదిలోని సీలింగ్‌రాడ్‌కు సంజయ్ వేలాడుతూ కనిపించాడు. వెంటనే కిందకు దించిచూడగా అప్పటికే మృతిచెందాడు.

## ఉరి వేసుకొని గృహిణి..



సింధు భార్గవి(ఫైల్ )

సైదాబాద్, జనవరి 15 : ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఓ గృహిణి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై శివ శంకర్ కథనం ప్రకారం...సైదాబాద్ పూసలబస్తీకి చెందిన సింధు భార్గవి (31), సంతోష్ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు. దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు ఉన్నాయి. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో సింధు భార్గవి ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE II SENIOR CIVIL JUDGE, C.C.C. AT : HYDERABAD**
**O.S. No. 13 OF 2025**

**Between:**
Jagadhi Ramaswamy & ors ...Plaintiff
AND
The MRO/Tashildhar Khairatabad Mandal & anr ...Defendants
To
ALL CONCERNED

Please take notice that the above OS filed by the Plaintiff against you, for suit for declaration of legal heirs & stands posted to 03-03-2025 @ 10.30 A.M. for your appearance. If you fail to attend and appear before the Court on above mentioned day and at that time either in person or through an Advocate / Pleader duly instructed, the matter will be heard and decided Exparte.

(BY ORDER OF THE COURT)
**M/s TSV CHAKRAVARTHY, SAIBABA PAMPANA, Advocates**
Flat No. 301, MIG II 738, KPHB Colony, Kukatpally, Hyderabad-85.

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that my client, Smt. MASHAM JANAKI, W/o. M.Powranika Rao, R/o. H.No. 12-8-469/4, Mettuguda, Secunderabad, Hyderabad-17; has been declared H1 bidder (highest bid) during online auction held on BAANKNET Portal on 10-01-2025 and she has paid a substantial sum of money towards EMD (Earnest Money Deposit) amount for purchasing:

**SCHEDULE - I PROPERTY**

All that the Eastern Portion of H.No. 9-92, on Part of Plot No. 4, in Survey Nos. 698, 715/1, 715/2, 716/1 & 716/2, admeasuring 340 Sq.yards, situated at Vasanthapuri Colony, Malkajgiri, Medchal-Malkajgiri District, Telangana; bounded by: NORTH: Neighbour's H.Nos. 9-91, 9-88 & 9-87; SOUTH: Portion of H.Nos. 9-82/1 & 9-92/1/A; EAST: H.No. 9-84/9; WEST: Part of Plot No. 4 on H.No. 9-92 & 40' wide Road.

**SCHEDULE - II PROPERTY**

All that the East Portion of H.No. 9-87/1, on Part of Plot No. 11, in Survey No. 699, admeasuring 71.11 Sq.yards, situated at Venkateshwara Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District, Telangana; bounded by: NORTH: 25' wide Road; SOUTH: Kattacha Drain 3' & Survey No. 698; EAST: H.No. 9-86 on Plot No. 12; WEST: Western Portion of H.No. 9-87 on Plot No. 11.

out of which the Schedule - I Property earlier belonged to SRI R.NARSING RAO YADAV, S/o. R.L.Mallesh Yadav vide Gift Settlement Deed Doct.No. 2426/2008, Registered at SRO Malkajgiri; and Schedule - II Property also earlier belonged to SRI R.NARSING RAO YADAV, S/o. R.L.Mallesh Yadav vide Sale Deed Doct.No. 3753/2010, Registered at SRO Malkajgiri; and were offered as collateral security towards Cash Credit Loan obtained by SRI JAI NARAYAN, S/o. Shankarlal from erstwhile CORPORATION BANK and now UNION BANK OF INDIA, who had later defaulted in repayment of the said loan which resulted in auction of the properties.

As such any person/s having any right, claim, interest or demand over the said property or any objection to the above said transaction may intimate the same with all relevant documents, if any, to the undersigned within seven days from the date of publication of this notice, failing which my client shall proceed further to complete the transaction and get the sale registered in her favour and no claims or objections shall be entertained later.

**Sd/- N. VENKATA REDDY, Advocate**
#118, Padmadham Apartments, H.No. 12-5-49/2, Vijayapuri Colony, Tarnaka, Secunderabad, Hyderabad-17, **Cell: 9440411313.**







**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**
★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

**OLD AGE HOME**

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326937

**TOURS & TRAVELS**

★ మహాదేవ టూర్స్: 25/01-కర్ణాటక; 18/02-కాశీ; 14/03-ముక్తినాథ్; 04/05-చార్‌ధామ్, 07/05-దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377. NT-326634

**BUSINESS OFFER**
★ Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

**PLOTS & LANDS FOR SALE**
★ చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

**AGRICULTURE LAND FOR SALE**
★ Agriculture Land Near Sangareddy per Acre 98 Lakhs, Toopran 2 Cr. 50 Lakhs & 150 Sq. yards 4 Lakhs, Ready for Construction Near Siddipet. 7993545328. NT-99556

**PLOT FOR SALE**

★ సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★ సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★ Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★ శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

**HMDA PLOTS**
★ HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

**LAND FOR SALE**
★ మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

★ TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

**CHANGE OF NAME**
★ I, GOURAAVI JAI PAREKH, W/o. Jai Nilesh Parekh, R/o. H.No. 3-5-1092/5/1, Sri Venkateswara Colony, Narayanaguda, Hyderabad, T.S. Before Marriage My Name is GOURAAVI CHHEDA. After Marriage My Surname has Changed as GOURAAVI JAI PAREKH. NT-174

★ I, SP RAJITHA, W/o. Gopal Nayak Chandavath, R/o. House No. 4289, Road No. 13, Vidyut Nagar, Tellapur, Hyderabad-502 032 have Changed My Name to RAJITHA NAYAK CHANDAVATH. NT-40479

**LOST**
★ I, SYED HUSSAIN, R/o. H.No. 12-11-1004/B, Boudha Nagar, Warasiguda, Secunderabad-500 061, Telangana have Lost Original Sale Deed Document No. 4626/2014, while boarding Bus No. 86 from Boudha Nagar to Secunderabad. If anybody find, please Call: 9502057052. NT-99557

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

| | | | | | |
|---|---|---|---|---|---|
| దిల్‌సుఖ్‌నగర్ | 9182777805 | ఉప్పల్, తార్నాక | 9182777209 | అమీర్‌పేట్, మెహిదీపట్నం | 9182777126 |
| మల్కాజిగిరి, E.C.I.L. | 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం | 9182777808 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ | 9182777204 |
| | | | | కూకట్‌పల్లి, బాలానగర్ | 9182777205 |